సాఫ్ట్‌బాల్ పోటీల్లో క్రీడాకారుల సత్తా

జగిత్యాల, జనవరి 30: గుల్లకోట గ్రామానికి చెందిన వీ శరణ్య జూనియర్ సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీల్లో జట్టుకు క్యాచర్‌గా ప్రతిభ చూపించి గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే బ్యాటింగ్‌లో ఉల్లిగడ్డ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చింతపండు అమూల్య రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. క్రీడాకారులు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే పోటీల్లో విజేతలుగా నిలిచారని జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్ తెలిపారు.

బంగారానికి మెరుగులు దిద్దుతానంటూ మోసం

వెల్గటూర్, జనవరి 30: ఎండపల్లి మండలం పాతగూడూర్‌లో పాత బంగారానికి మెరుగులు దిద్దుతానంటూ ఓ మహిళను మోసం చేసిన వ్యక్తిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు పట్టించారు. వివరాల్లోకి వెళ్తే.. పాతగూడూర్‌లో గురువారం మధ్యాహ్నం పాత ఇత్తడి, వెండి, బంగారానికి మెరుగులు దిద్దడానికి పౌడర్ అమ్మడానికి ఓ వ వ్యక్తి వచ్చాడు. గ్రామానికి చెందిన ఓ మహిళ ఇత్తడి చెమ్మలు, వెండి పట్టీలు ఇవ్వడంతో వాటిని పౌడర్‌తో కడగడా తలతల మెరిసిపోయాయి. దీంతో సదరు వ్యక్తి నీ మెడలో ఉన్న బంగారు గొలుసు ఇవ్వు.. బాగా చేస్తానని చెప్పడంతో నమ్మిఇచ్చింది. బంగారు గొలుసు కెమికల్‌లో వేయగా.. ముక్కలు ముక్కలుగా తెగింది. దీంతో సదరు మహిళ ఆ వ్యక్తిని బందింధి స్థానికుల సాయంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

ఉన్నత లక్ష్యం ఎంచుకోవాలి

ధర్మపురి, జనవరి30: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని లీడ్‌ఇండియా ఫౌండేషన్ శిక్షణ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, నైతిక విలువలు, కుటుంబ బాధ్యతలు, భయపడకుండా పరీక్షలు రాసే విధానంపై అవగాహన కల్పించారు. ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ అరుణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

వెల్గటూర్, జనవరి 30: గుల్లకోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా హెచ్ఎం రాజిరెడ్డి ఆధ్వర్యంలో వరి పంట పొలాలలను పరిశీలించారు. పంటపొలాల్లో రైతులు చేస్తున్న పని, పంటలు పండించే విధానం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. తర్వాత వన భోజనాలు చేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి, మాలతి, ప్రశాంత్, నరేశ్‌కుమార్, కృష్ణ రెడ్డి, శిరీష, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: పెంబట్లలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పెగడపల్లి: సుద్దపల్లి గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల: మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహాత్మా.. కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు

- ఆ పార్టీవి మోసపూరిత హామీలు
- 420వాగ్ధానాల అమలులో పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు
- జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతులు

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420హామీలు అమలు చేసేవిధంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించు మహాత్మా.. అంటూ గురువారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. మోసపూరిత వాగ్ధానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించి.. 420రోజులైన ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో నేరవేర్చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల్లో అమలులో ప్రభుత్వం విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని.. రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధర్మపురి: మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గొల్లపల్లి, జనవరి 30: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం గురువారం రాఘవపట్నంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి గొల్లపల్లి బీఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం సమర్పించారు. హామీలు నెరవేర్చని అసమర్థ కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. ఇక్కడ మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ఎంపీపీ ఆవుల సత్యం, పీఏసీఎస్ చైర్మన్ మాధవరావు, మాజీ మండలాధ్యక్షుడు బొల్లం రమేశ్, మాజీ సర్పంచులు రాగం శంకరయ్య, నల్ల శ్యాం, బలభక్తుల కిషన్, గోలి గంగారెడ్డి, కొమురయ్య, మధుకర్‌రెడ్డి, బుర్ర తిరుపతి, అంజి, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, జనవరి 30: పెంబట్ల గ్రామంలోని గాంధీ విగ్రహానికి సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఉమ్మడి సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, పార్టీ మండలాధ్యక్షుడు తేలు రాజు, సింగిల్‌విండో మాజీ చైర్మన్లు సాగి సత్యంరావు, మెరుగు రాజేశం, మాజీ సర్పంచులు నారాయణరావు, భుక్యా అరుణ్‌కుమార్, బైరి మల్లేశం, చిక్రమ్ రవీందర్, తాటి గంగాధర్, నాయకులు ఎండబెట్ల ప్రసాద్, అనంతుల గంగారెడ్డి, సాతాల్ల రమేశ్, ఫక్రుద్దీన్, సిద్ధం శంకర్, బాదినేని రవి, సాంబారు గంగాధర్, భాస్కర్‌నాయక్, జలేందర్, భూక్యా తిరుపతి, అలీం, గంగాధర్, రాజేశం, అలీమ్, భుక్యా సుమన్, సతీశ్, సుధాకర్ ఉన్నారు.

మల్యాల, జనవరి 30: మండల కేంద్రంలోని అంగడీబజార్‌లో గల గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, నాయకులు బద్ధం తిరుపతిరెడ్డి, గడ్డం రాజేశం, సురేశ్, అజహర్, సామల దేవరాజం, చిన్న దుర్గయ్య, అనిల్‌రెడ్డి, అరుణ్, రియాజ్, సత్యం, రూపేశ్, అమీర్, సల్మాన్, మల్లేశం, నర్సయ్య ఉన్నారు.

కొడిమ్యాల, జనవరి 30: మండల కేంద్రంలోని అంగడీ బజార్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, చెన్నమనేని వేణుగోపాల్‌రావు, కొత్తూరి స్వామి, ఆకునూరి మల్లయ్య, శరత్, తదితరులు ఉన్నారు.

ధర్మపురి, జనవరి 30: మండల కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. 420హామీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు 420రోజులైనా ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు అయ్యోరి రాజేశ్, సంగి శేఖర్, వోడ్నాల మల్లేశం, సయ్యద్ యూనూస్, స్తంభంకాడి మహేశ్ పాల్గొన్నారు.

వెల్గటూర్, జనవరి 30: మండల కేంద్రంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి వెల్గటూర్, ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచందర్, జగన్ వినతి పత్రం అందజేశారు. హామీలు అమలు చేయని రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి హోదా నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పార్టీ ప్రధాన కార్యదర్శి జుపాక కుమార్, మాజీ ఎంపీపీ కునమల్ల లక్ష్మి, మాజీ ఎంపీటీసీలు గాజుల మల్లేశం, మూగల సత్యం, పత్తిపాక వెంకటేశ్, నాయకులు కుమ్మరి వెంకటేశ్, రంగు తిరుపతి, కుషనపల్లి రవి, ఎర్రోళ్ల మహేశ్, గాదం భాస్కర్, బోగ రాజయ్య, అల్లునూరి సతీశ్, దుర్గ కృష్ణ, పడిదం వెంకటేశ్, అరికెల్ల మహేందర్, మంతెన లక్ష్మణ్, గాగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆల్క వెంకటేశ్, షేక్ దస్తగిరి, ఓల్లాల రాజమణి, కుశనపల్లి రాజమణి, తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, జనవరి 30: సుద్దపల్లిలో మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ పార్టీ నేతలు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, తిర్మాణి నర్సింహారెడ్డి, తిర్మాణి రమణారెడ్డి, నేరెళ్ల గంగాధర్, ఉప్పలంచ లక్ష్మణ్, మడిగెల తిరుపతి, నలువాల లక్ష్మణ్, పుప్పాల తిరుపతి, తదితరులు ఉన్నారు.

రాయికల్, జనవరి30: ఎన్నికల హామీలు అమలు చేసేలా కాంగ్రెస్ నాయకులకు కళ్లు తెరిపించాలని కోరుతూ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి గురువారం పట్టణ బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల, పట్టణాధ్యక్షులు బర్కం మల్లేశ్, ఎలిగేటి అనిల్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్‌రావు, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయికుమార్, కన్నాక మహేందర్, మండల సమన్వయ సమితి సభ్యులు సురేందర్‌నాయక్, కొల్లూరి వేణు, మాజీ ఎంపీటీసీలు దొంతి నాగరాజు, రాజేందర్‌గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాషా, ఎస్సీ విభాగం అధ్యక్షుడు నీరటి శ్రీను, మండల బీఆర్ఎస్ నేతలు లక్ష్మి, ఆడెపు కృష్ణ, రొట్టె శ్రీనివాస్, డాక్టర్ రఘునాథ్, చంద్రకంటి రవి కోల కుమార్, శివనీతి గంగారెడ్డి, రాంచంద్రం, వినోద్, మహేశ్ ఉన్నారు.

గొల్లపల్లి: రాఘవపట్నంలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రాయికల్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నేతలు



వెల్గటూర్: బాపూజీ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మినీ స్టేడియంలో పరిశుభ్రత పనులు

- కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో కదిలిన బల్దియా యంత్రాంగం

మెట్‌పల్లి, జనవరి 30: కలెక్టర్ ఆదేశాలతో బల్దియా యంత్రాంగం కదిలింది. మినీ స్టేడియం, వైకుంఠధామంలోని చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు, పరిశుభ్రత పనులు చేపట్టింది. ఈ నెల 29న కలెక్టర్ సత్యప్రసాద్ పట్టణంలోని మినీ స్టేడియం, వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు ఉండడంతో ఆగ్రహించారు. తక్షణమే వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో గురువారం ఎక్స్‌కవేటర్‌తో మినీ స్టేడియం ఆవరణలోని పిచ్చిమొక్కలు, మట్టి కుప్పలు, వ్యర్థాలను తొలగించి ట్రాక్టర్లలో తరలించారు. పరిశుభ్రత పనులను కమిషనర్ మోహన్ పర్యవేక్షించారు. ఇక్కడ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, పర్యావరణ ఇంజినీర్ విష్ణు, ముజీబ్ ఉన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

జగిత్యాల: కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

జిల్లా వ్యాప్తంగా గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో బాపూజీ సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

– నమస్తే నెట్‌వర్క్, జనవరి 30

కళాశాలల్లో అడ్మిషన్లపై అవగాహన

రాయికల్, జనవరి 30: జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అడ్మిషన్ క్యాపెనింగ్‌లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఇటిక్యాలలోని తెలంగాణ మోడల్ స్కూళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులకు అడ్మిషన్లపై అవగాహన కల్పించారు. ఇక్కడ డాక్టర్ ఏ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, లెఫ్టినెంట్ పీ రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, కందుకూరు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఇబ్రహీంపట్నం, జనవరి 30: వేములకుర్తికి చెందిన కమల ప్రవళిక అనారోగ్యంతో బాధపడుతుండగా, బాధిత కుటుంబానికి గురువారం ఉదయం ఫౌండేషన్ సభ్యులు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.వెయ్యి నగదు అందజేశారు. ఇక్కడ పంచతి బాలరాజ్, దొంతి మధు, పంచతి రాజేశ్, పంచతి వేణుగోపాల్, బొల్లెం నరేశ్, దేశెట్టి మమత, రాజిరెడ్డి, పుప్పాల నగేశ్, డాక్టర్ స్వామి, గుడ్ల నాగరాజు ఉన్నారు.

కథలాపూర్, జనవరి 30: రాజారాంతండాకు చెందిన లకావత్ నిత్యశ్రీ(5) తలసేమియా వ్యాధితో బాధపడుతుంటే, మండల కేంద్రంలోని కళాధార పబ్లిక్ స్కూల్ తరుపున గురువారం రూ.40 వేలు అందించారు. పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి, డైరెక్టర్ దివాకర్‌రెడ్డి, హెచ్ఎం కమలాకర్, సిబ్బంది కలిసి ఆర్థిక సాయం అందించగా, సదరు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అల్పాహారం సామగ్రి అందజేత

రాయికల్, జనవరి 30: మైతాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాస్–సారిక దంపతులు అల్పాహారం సామగ్రిని గురువారం అందజేశారు. వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సంగుల సహృదయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కిలోల అటుకులు, నూనె అందజేశారు. ఇక్కడ హెచ్ఎం మక్కాల మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు గిరిధర్, గంగరాజు, ఫౌండేషన్ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, శివనీతి రమేశ్, బూస రమేశ్, మాద నాగరాజు, తదితరులు ఉన్నారు.

తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

నందగిరి మీపంలోని కాళేశ్వర్ లింక్–2 కాలువను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, జనవరి 30: ధర్మపురి నియోజకవర్గంలో తాగు, సాగునీటి శాశ్వత పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నందగిరి గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువతోపాటు, కాళేశ్వరం లింక్–2 కాలువను ప్రభుత్వ పరిశీలించి, మాట్లాడారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులందరికీ రూ.2లక్షల వరకు రుణ మాఫీ అయ్యేలా చూస్తానన్నారు. ఇక్కడ నందగిరి విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, గంగమల్లేశం, మల్లారెడ్డి, భాస్కర్, అశోక్‌రెడ్డి, తిరుపతి, మహేందర్, రాజేందర్, మధుసూదన్ రెడ్డి, గంగాధర్ తదితరులు ఉన్నారు.

శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

ఏకీన్‌పూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కోరుట్ల రూరల్, జనవరి 30: రైతులు తప్పనిసరిగా శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో విలీనమైన ఏకీన్‌పూర్, మండలంలోని సంగెం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరిలో మొగి పురుగు నివారణకు కార్బన్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400గ్రాములు, అగ్గితెగులు నివారణకు ఇసోప్రోథియోలిన్ 300మిల్లీ లీటర్లు 180 నుంచి 200లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. నత్రజని ఎరువులను సమపాళ్లలో మూడు దఫాలుగా వేసుకోవాలి, వరిలో జింక్ లోపానికి 2గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. సల్ఫేట్ దుష్టభావాన్ని తగ్గించడానికి మొక్క వెర్లకు గాలి తగిలేవిధంగా ముగురు నీటిని తీసి మళ్లీ నీటిని అందించాలని, కాంప్లెక్స్, అమ్మోనియం సల్ఫేట్ వంటి ఎరువులు వాడొద్దని సూచించారు. ఇక్కడ శాస్త్రవేత్తలు డాక్టర్ బీ శ్రీనివాస్, బలరాం, రవి, కోరుట్ల ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు కాశీరెడ్డి మోహన్‌రెడ్డి, ఏవో నాగమణి, ఏఈవోలు నరేశ్, రైతులు తదితరులు ఉన్నారు.

శిబిరంలో సీఐ నీలం రవికి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్యశిబిరం

మల్యాల, జనవరి 30: మండల కేంద్రంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఫంక్షన్‌హాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 200మందికి ఉచితంగా రక్త, మూత్ర, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారిని గుర్తించగా, కరీంనగర్‌కు వస్తే ఉచితంగా చేస్తామని తెలిపారు. ఇక్కడ సీఐ నీలం రవి, మండల నాయకులు వినయ్‌కుమార్, ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, సతీశ్‌రెడ్డి, మ్యాక లక్ష్మణ్, నక్క అనిల్, కిషన్‌రెడ్డి, తిరుపతి, తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం

రాయికల్, జనవరి 30: బోర్నపెల్లి అనుబంధ గ్రామమైన మరాఠీ గూడెంలో గిరిజన రైతు పీపీ మాధవ్‌కు చెందిన పత్తి ప్రమాదవశాత్తు దగ్ధమైంది. లోయగూడెంలో కౌలుకు చేస్తున్న భూమిలో పత్తి పంట తీసి.. తన పూరిగుడిసెలో నిల్వచేశాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకోవడంతో దాదాపు 15 క్వింటాళ్ల మేరకు పత్తి దగ్ధమైనట్లు బాధిత రైతు వాపోయాడు. దీంతో ₹1.50లక్షల నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకున్నాడు.

నివాస గృహాల్లోకి ఎస్సారెస్పీ నీళ్లు

- ఇబ్బందుల్లో బతికపల్లి గ్రామస్తులు

బతికపల్లి ఎస్సీ కాలనీలోలో ఓ ఇంట్లోకి చేరిన ఎస్సారెస్పీ నీళ్లు

పెగడపల్లి, జనవరి 30: బతికపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల నీళ్ల ట్యాంకు సమీపంలో పలు నివాస గృహాలోల్కి బుధవారం రాత్రి ఎస్సారెస్పీ కాలువ నీళ్లు వచ్చాయి. ఇంట్లోని పలు సామగ్రి తడిచిపోవడంతో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఆయకట్టు కాలువకు నీటిని ఎక్కువ మోతాదులో వదిలారు. ఈ క్రమంలో ఎస్సీ కాలనీలో నుంచి వెళ్తున్న కాలువలో నుంచి నీళ్లు బయటకు వచ్చి నివాస గృహాల్లోకి చేరాయి. రాగం ధర్మయ్య, బెదిగం రాజు, తదితరుల ఇండ్లలోకి నీరు చేరి బియ్యం, ఎరువుల బస్తాలు, బట్టలు తడిచిపోయి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. కాలువ నీళ్లు ఎక్కువగా వచ్చినప్పుడు ప్రతిసారి ఇలానే జరుగుతుందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

విమర్శలు చేస్తే సహించేదిలేదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

మల్లాపూర్, జనవరి 30: కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా ఎమ్మెల్యే సంజయ్, మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడపుల నాగరాజుపై విమర్శలు చేస్తే సహించేదిలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ మండిపడ్డారు. గురువారం మొగిలిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల గ్రామంలో జరిగిన సభలో ఆరు గ్యారంటీల గురించి మాజీ సర్పంచ్ మాట్లాడే ప్రయత్నం చేశారని, అలాగే తమ పాలకవర్గం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో ఆయన గ్రామసభలోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు. కొందరు నాయకులు స్థాయికి మించి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఓస రాజిరెడ్డి, మిట్టపల్లి మోహన్‌రెడ్డి, దండవేని వెంకట్‌రెడ్డి, దేవ మల్లయ్య, దులూరి సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, బక్కన్న, మోహన్, సాయిలు, తదితరులు ఉన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, జనవరి30: కష్టపడి చదివితే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి వసతులను పరిశీలించారు. విద్యాబోధన, భోజనం, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ తిరుపతి, తదితరులు ఉన్నారు.

వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి నారాయణ

జగిత్యాల టౌన్, జనవరి 30: వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీజేఎల్ఏ–475 జిల్లా శాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ కాశవేణి శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు జీ రచన, నాయకులు బీ శ్రీహరి, వీ రమేశ్, డీ శ్రీకాంత్, బీ భాస్కర్, ఎం సుమన్, సీహెచ్ నర్సింగం, మహేశ్, మహిళా కార్యదర్శులు సమీనాకౌసర్, ఎస్ సునీత, ఎం ఎలత, జే మాధవి, బీ దేవ స్వరూప పాల్గొన్నారు.

బాలింతలకు అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్‌కుమార్

జగిత్యాల అర్బన్, జనవరి 30: శిశువు మరణాలను అరికట్టే విధానంపై బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్‌కుమార్ సూచించారు. శిశువుల మరణాల పై గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. 1ఏప్రిల్ 2024 నుంచి నేటి వరకు 104మంది శిశువుల మరణాలకు గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతీ కేసును క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఇక్కడ ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మాతాశిశు సంరక్షణాధికారి డా జైపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి డా ప్రమోద్‌కుమార్

నమస్తే తెలంగాణ CLASSIFIED

వాస్తు చూడబడును

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర॥ M. రాజేష్, సెల్ : 9502438614
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధ